

మహబూబ్‌నగర్‌లోని ఓ వైన్ షాపులో గల మద్యం

లాభాల కోసం అడ్డదారులు



- బాటిల్ సీల్ ఉండగానే లోపల మద్యం కల్తీ
- బార్‌లకు వచ్చిన కోటా వైన్స్‌లకు సరఫరా
- పాలమూరులో 2 బార్లు.. ఓ వైన్ షాపు సీజ్
- లైసెన్స్ ఫీజులో 10 రెట్ల విక్రయాల తరువాత మార్జిన్ కోసం పాకులాట
- కొత్త బార్ల కోసం పైరవీలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): మద్యం వ్యాపారులు లాభార్జన కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. ఎంతకైనా బరి తెగిస్తున్నారు. మద్యాన్ని కల్తీ చేసి, మందుబాబుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో 230 మద్యం దుకాణాలు, 30 బార్లు ఉన్నాయి. ప్రభుత్వం 2023 ఆగస్టులో రెండేళ్ల కాలానికి మద్యం దుకాణాలకు టెండర్లు నిర్వహించింది. 2023 డిసెంబరు 1 నుంచి నూతన మద్యం పాలసీని అమలులోకి తెచ్చింది. ప్రస్తుత పాలసీ ఈ ఏడాది నవంబరు 30 వరకు అమలులో ఉండనుంది. మద్యం దుకాణాలు లైసెన్స్ ఫీజులో 10 రెట్లు మద్యం విక్రయాలు చేసుకునే అవకాశం ఉంటుంది. అంటే 18-23 శాతం వరకు లాభాలు ఉంటాయి. 10 రెట్ల మద్యం విక్రయాల తరువాత ప్రభుత్వానికి 13 శాతం వ్యాట్ చెల్లించాల్సి ఉంటుంది. 10 రెట్ల విక్రయాల తరువాత కేవలం 6 శాతం వరకే లాభాల మార్జిన్ ఉంటుంది. మొదటి ఏడాదిలోనే చాలామద్యం దుకాణాలు 10 రెట్ల విక్రయాలు చేసేశాయి. ప్రస్తుతం రెండో సంవత్సరం రెండో క్వార్టర్ నడుస్తోంది. దాదాపుగా అన్ని మద్యం దుకాణాలు తమకు ఇచ్చిన 10 రెట్ల కోటాను అధిగమించడంతో ఇప్పుడు మార్జిన్ కోసం అడ్డదారులు తొక్కుతున్నాయన్న విమర్శలున్నాయి.

సీలు ఉండగానే మద్యం కల్తీ

కొందరు వ్యాపారులు (మిగతా 6లో..)

కల్యాణ వైభోగమే..



బీచుపల్లి ఆయంలో శ్రీరాముడి విగ్రహానికి తలంబ్రాలు పోస్తున్న అర్చకుడు



సిర్సనగండ్లలో కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

బీచుపల్లి: కల్యాణతంతు నిర్వహిస్తున్న అర్చకులు



సిర్సనగండ్ల : స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు తీసుకొస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు



కొత్తకోట మండల పామాపురంలో కల్యాణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



శ్రీరామ నవమి సందర్భంగా ఉమ్మడి జిల్లా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఊరూరా రాములోరి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలొచ్చి, వేడుకల్లో పాల్గొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా సిరసనగండ్లలో నిర్వహించిన సీతారాముల కల్యాణానికి ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, వనపర్తిలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, గద్వాలలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

\- ఆంధ్రజ్యోతి, నెట్‌వర్క్



నాగర్‌కర్నూల్ పట్టణంలో సీతారాముల కల్యాణానికి పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి దంపతులు



నాగర్‌కర్నూల్ పట్టణంలో సీతారాముల కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు



కొండారెడ్డిపల్లిలో స్వామి వారికి తలంబ్రాలు తీసుకొస్తున్న ముఖ్యమంత్రి సోదరుడు కొండల్‌రెడ్డి



సిర్సనగండ్లలో కల్యాణ మండపానికి ఉత్సవ విగ్రహాలను తీసుకొస్తున్న అర్చకులు



కొండారెడ్డిపల్లిలో తలంబ్రాలు పోస్తున్న కేవీఎస్‌రెడ్డి దంపతులు







కల్యాణానికి హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

ఇంగ్లాండ్ క్రికెట్ రెండో కౌంటీలకు గణేశ్



- హెచ్‌ఆర్‌సీసీ జట్టుతో ఆరు నెలల ఒప్పందం
- రాష్ట్ర ఉమ్మడి జిల్లాల నుంచి తొలి సారి అవకాశం
- గత ఏడాది రంజీ జట్టుకు ఎంపిక

6

సంక్షోభంలో సాగు

- జూరాల ప్రాజెక్టులో తగ్గుముఖం పడుతున్న వరద నీరు
- వారబంది విధానం నిలిపివేసిన అధికారులు?
- ఈనెల చివరి నాటికి సాగునీరు ఇస్తేనే బయటపడనున్న యాసంగి పంట

6



జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌లో పూర్తిగా తగ్గిన వరద నీరు

నేటి నుంచి పది మూల్యాంకనం

- మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్‌లలో కేంద్రాలు
- విధుల్లో పాల్గొననున్న 1,225 మంది ఉపాధ్యాయులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం సోమవారం నుంచి ప్రారంభం కానుంది. అందుకోసం మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రాల్లో ఏర్పాట్లు చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని భగీరథ కాలనీలో గల మహబూబ్‌నగర్ గ్రామర్ స్కూల్‌లో మూల్యాంకన కేంద్రంలో ఏర్పాట్లను మహబూబ్‌నగర్ డీఈవో ప్రవీణ్‌కుమార్ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. ఇక్కడ మహబూబ్‌నగర్, నారాయణపేట, జోగుళాంబ గద్వాల జిల్లాలకు చెందిన 641 మంది ఉపాధ్యాయులు విధుల్లో పాల్గొననున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 2.50 లక్షల జవాబు పత్రాలు జిల్లాకు చేరుకున్నాయి. వాటికి సంబంధించి డీకోడింగ్ కూడా పూర్తి చేస్తున్నారు. ఉత్తర్వులు పొందిన ఉపాధ్యాయులు సోమవారం పది గంటల వరకు రిపోర్టు చేయాలని చెప్పారు. నాగర్‌కర్నూల్‌లోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల కేంద్రంలో లక్షా 33,391 జవాబు పత్రాల మూల్యాంకనం చేయనున్నారు. 584 మంది ఉపాధ్యాయులను మూల్యాంకనం కోసం నియమించారు. ఏర్పాట్లను డీఈవో రమేశ్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు.



మహబూబ్‌నగర్‌లో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న డీఈవో రవీందర్

ఉబికి వస్తున్న నీరు

- సొరంగంలో సహాయక చర్యలకు ఆటంకం
- శిథిలాల తొలగింపులో బయట పడుతున్న సెగ్మెంట్ బ్లాకులు
- పండుగ పూటా పనుల్లో రెస్క్యూ సిబ్బంది
- రెస్క్యూ టీం సభ్యులకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి

6



ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ఉబికి వస్తున్న నీటిఊట

క్రైం కార్నర్

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



బాలరాజు (ఫైల్)

రేవల్లి ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : చేపల వేటకు వెళ్లి ఎల్కాల బాలరాజు (59) మృతి చెందిన సంఘటన రేవల్లి మండలం, తలుపునూరులో చోటుచేసుకుంది. ఎస్‌ఐ రాము తెలిపిన వివరాల ప్రకారం తలుపునూరు గ్రామానికి ఎల్కాల బాలరాజుకు ఇద్దరు భార్యలు మొదటి భార్య మల్లమ్మ తన ఇద్దరి కుమార్తెలతో కొన్ని సంవత్సరాల కిందట బాలాజును వదిలి వెళ్లిపోయింది. తరువాత బాలరాజు రెండో భార్య లక్ష్మీ కూడా మూడు సంవత్సరాల కిందట కుమారుడు మహేష్, కుమార్తె లావణ్యను తండ్రి వద్దే వదిలేసి వెళ్లిపోయింది. బాలరాజు వ్యవసాయం చేస్తూ.. చేపలు పట్టడానికి వెళ్తూ.. జీవనం కొనసాగిస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం బయటికి వెళ్లి వస్తానని చెప్పిన వ్యక్తి ఇంటికి తిరిగి రాలేదు. దాంతో బాలరాజు పిల్లలు గ్రామంలో, బంధువుల ఇళ్లలో వెతికినా లాభం లేకుండా పోయింది. చేపల వేటకు వెళ్లి ఉంటాడని భావించిన బాలరాజు తమ్ముడు తిరుపతయ్య ఆదివారం ఉదయం గ్రామ శివారులోని చిట్టెమ్మ చెరువు వద్దకు వెళ్లాడు. చెరువులో తలభాగం కనపడగా.. తనతో పాటు వచ్చిన శ్రీకాంత్‌తో కలిసి అన్న బాలరాజు మృతదేహాన్ని బయటకు తీశాడు. చేపలు పట్టడానికి వచ్చిన అన్న వలలో చుట్టుకుని... నీటిలో మునిగి ఉంటాడని కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని రేవల్లి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. అనంతరం తమ్ముడు తిరుపతయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రాము తెలిపారు. తల్లిదండ్రులు ఇద్దరిని కోల్పోవడంతో పిల్లలు కన్నీరు మున్నీరయ్యారు. మహేష్ పదో తరగతి చదువుతుండగా.... లావణ్య 9 తరగతి చదువుతుంది. ఆర్థికంగా లేని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

కాకర్లపాడ్‌లో మరో వ్యక్తి..

నవాబ్‌పేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : చేపలు పట్టేందుకు వెళ్లి ఓ వ్యక్తి చెరువులో పడి మృతి చెందిన ఘటన మండలంలోని కాకర్లపాడ్‌లో చోటు చేసుకుంది. ఎస్‌ఐ విక్రం తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మరిపల్లి కేశవులు(46) శనివారం గ్రామ సమీపంలోని ఉంగరం చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లి అందులోకి జారిపోయాడు. ఎంతకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభించలేదు. ఆదివారం ఉదయం గ్రామానికి చెందిన రవి చెరువులోకి వెళ్లగా మృతదేహం కనిపించడంతో కుటుంబ సభ్యులకు తెలిపారు. వెంకటేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

కాల్వలో పడి మరో యువకుడు..



మిద్దె మహేష్ (ఫైల్)

కోడేరు, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో ప్రమాదవశాత్తు కాలువలో పడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రానికి చెందిన హరిజన ఆది మిద్దె మహేష్(25) అనే వివాహితుడు ఆదివారం ఇంటి పక్కన సైడ్ కాలువలో అకస్మాత్తుగా కాలుజారి కింద పడడంతో మృతి చెందినట్లు తెలిపారు. మహేష్‌కు అప్పుడప్పుడు ఫిట్స్ వచ్చేదని తెలిపారు. రోజులాగే ఆదివారం ఉదయం ఐదు గంటలకు ఆరుబయటకి బహిర్భూమికి వెళ్తూ కాలుజారి కాలువలో పడడంతో అకస్మాత్తుగా అప్పటికప్పుడే మృతి చెందినట్లు తెలిపారు.

మెకానిక్ దుకాణాల్లో చోరీ



అయిజలో చక్రాలు, విడిభాగాలు లేని బైక్

అయిజ, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): అయిజలో ఇటీవల చోరీలు పెరగడంతో జనం భయాందోళనకు గురవుతున్నారు. వారం క్రితం అయిజలోని పెట్రోల్ బంకులో దోపిడీ జరిగింది. శనివారం రాత్రి చౌరస్తాలోని దివాకర్ మెకానిక్ షెడ్‌లోని ద్విచక్ర వాహనం టైర్లు, వాహనంలోని ప్రధాన భాగాలను అపహరించారు. దీంతో మెకానిక్‌లు ఆందోళన చెందుతున్నారు. గతంలో భరత్‌నగర్ కాలనీలోకి చెందిన ఓ ఉద్యోగి వాహనం రెండు టైర్లను తీసుకెళ్లారు. ఈ పరిస్థితిపై అయిజ ఎస్‌ఐ శ్రీనివాసరావును వివరణ కోరగా దొంగల కోసం విచారిస్తున్నామని, నిందితులను పట్టుకుంటామని చెప్పారు.

ఇసుక టిప్పర్లు పట్టివేత

కృష్ణ/కోస్గి రూరల్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా కృష్ణానది నుంచి అర్ధరాత్రి సమయంలో ఇసుకను తరలిస్తున్న ఆరు టిప్పర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి పట్టుకున్న సంఘటన నారాయణపేట జిల్లా కృష్ణ మండలం గుడెబల్లూరు గ్రామ బైరోడ్డు వద్ద చోటు చేసుకుంది. ఎస్‌ఐ నవీద్ తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణానది నుంచి కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఆరు టిప్పర్లు అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. టిప్పర్ల యాజమాన్యం, డ్రైవర్లు మంధర్‌చౌదరి, దేవ్, పరుశురాం, ఆకాష్, మల్లు తోటప్పలపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

అదేవిధంగా, కోస్గి మండలం గుండుమాల్ వాగు నుంచి ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను పోలీసులు పట్టుకున్నారు. శనివారం అర్ధరాత్రి మండలంలోని బోగారం సమీపంలో గస్తీ కాస్తున్న పోలీసులు టిప్పర్‌ను ఆపి పరిశీలించగా ఎలాంటి అనుమతులు లేకపోడంతో వాహనాన్ని కోస్గి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కడంపల్లికి చెందిన టిప్పర్ యజమాని చెన్నయ్యగౌడ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ బాలరాజు తెలిపారు.

పిడుగుపాటుకు ఆవు మృతి

వంగూరు, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : పిడుగుపాటుకు గురై ఆవు మృతి చెందిన సంఘటన ఆదివారం వంగూరులో చోటు చేసుకుంది. రైతు ఇరటి లక్ష్మయ్య పొలంలో ఆవును చెట్టుకు కట్టి ఉంచాడు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి పిడుగు పడడంతో ఆవు మృతి చెందినట్లు బాధిత రైతు లక్ష్మయ్య తెలిపారు. ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆర్థికంగా ఆదుకోవాలని లక్ష్మయ్య కోరుతున్నాడు.

నీటి విడుదల నిలిపివేత

కోయిల్‌సాగర్‌లో 312.10 అడుగుల నీటి మట్టం

దేవరకద్ర, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోయిల్ సాగర్ ప్రాజెక్టులో 12.10 అడుగుల వద్ద నీట్టి నిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు ఈఈ ప్రతాప్‌సింగ్ తెలిపారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 32.5 అడుగులు కాగా ఆదివారం సాయంత్రం నాటికి 12.10 అడుగులకు చేరింది. ప్రాజెక్టు కింద రై తులు సాగు చేసుకున్న పంటలకు ప్రాజెక్టు నుంచి ఐదవ విడత నీటి విడుదల నిలిపి వేయగా, మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి తాగునీటి అవసరాల కోసం తరలిస్తున్నట్లు తెలిపారు.

ఇంగ్లాండ్ క్రికెట్ రెండో కౌంటీలకు గణేశ్

- హెచ్‌ఆర్‌సీసీ జట్టుతో ఆరు నెలల ఒప్పందం
- రాష్ట్ర ఉమ్మడి జిల్లాల నుంచి తొలి సారి అవకాశం
- గత ఏడాది రంజీ జట్టుకు ఎంపిక



రంజీ ట్రోఫి ప్లేట్ గ్రూప్ ఫైనల్‌లో ఘన విజయం సాధించిన హెచ్‌సీఏ జట్టులో గణేశ్ (ఫైల్)



గణేశ్ మ్యాచ్ ఫోటోలు

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : నిరుపేద కుటుంబానికి చెందిన యువకుడు గణేశ్ ఖరీదైన క్రికెట్ ఆటలో రాణిస్తున్నాడు. ఆర్థిక స్థోమత లేకపోయినా క్రికెట్‌పై కుమారుడి ఆసక్తిని చూసి, తల్లిదండ్రులు సుధ, రమేశ్ అతడిని ప్రోత్సహిస్తున్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) పరిధిలో అండర్ - 14, 16, 19, సీనియర్స్ విభాగాల్లో ఆడి ప్రతిభ చాటాడు. నారాయణపేట జిల్లా, మరికల్ మండలం వెంకటాపురానికి చెందిన గణేశ్ రెండేళ్ల క్రితం హైదరాబాద్‌లో నిర్వహించిన హెచ్‌సీఏ జోనల్స్ పోటీల్లో సత్తాచాటి ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీల్లో పాల్గొనే జట్టుకు ఎంపికయ్యాడు. గత ఏడాది ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో మిజోరం జట్టుతో జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో హెచ్‌సీఏ జట్టు తరుపున పాల్గొన్నారు. 15 మంది తుది జట్టులో చోటు దక్కించుకొని 20 ఏళ్ల తర్వాత జిల్లా నుంచి రంజీ ట్రోఫీలో చోటు దక్కించుకొని రికార్డు నెలకొల్పాడు. గణేశ్ ప్రతిభను గుర్తించిన నిర్వాహకులు టోర్నీలో ఆడేందుకు అవకాశం కల్పించారు. తెలంగాణ ఉమ్మడి జిల్లాల నుంచి మొదటి సారి ప్రతిష్టాత్మక ఇంగ్లాండ్ 2వ కౌంటీల్లో చోటు సంపాదించాడు.

'హెచ్‌ఆర్‌సీసీ'తో ఒప్పందం

క్రికెటర్ గణేశ్‌కు ఇంగ్లాడ్‌లోని చెల్టెన్ హామ్ నగరంలోని హెచ్‌ఆర్‌సీసీ క్లబ్ జట్టుతో ఆరు నెలల ఒప్పందం కుదిరింది. నెలకు రూ.50 వేల వేతనం, భోజనం, వసతి, ఇతర సదుపాయాలను క్లబ్ కల్పించనున్నది. ఆరు నెలల్లో అయిదు క్రికెట్ సిరీస్‌లు ఆడనున్నాడు. ఏ - డివిజన్ 2డే లీగ్ సిరీస్, వెస్ట్ ఆఫ్ ఇంగ్లాండ్ ప్రైమ్ లీగ్ డబ్ల్యూఈపీఎల్ సిరీస్, డబ్ల్యూఈ పీఎల్ టీ-20 సిరీస్, నేషనల్ అండ్ కౌంటీ కప్ వన్డే సిరీస్‌లలో మొత్తం 20 మ్యాచ్‌లు ఆడనున్నాడు. టోర్నీలో ప్రతిభ చాటితే వచ్చే 8 సంవత్సరాలకు హెచ్‌ఆర్‌సీ సీ జట్టు నెలకు రూ.లక్షతో ఒప్పందం చేసుకోనున్నది. ఐపీఎల్ టోర్నీలకు ఎంపికయ్యే అవకాశం కూడా ఉంటుంది. దీంతో పాటు గణేశ్‌కు అంతర్జాతీయ క్రీడాకారు లతో కలిసి ఆడే సువర్ణ అవకాశం లభించింది.

హెచ్‌సీఏ టోర్నీలో ప్రతిభ

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన గణేశ్ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్నాడు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే 3డే, 2డే లీగ్ టోర్నీలతో పాటు ఎస్‌జీఎఫ్ పోటీల్లో రాణించాడు. హైదరాబాద్‌లో నిర్వహించిన 3డే లీగ్ పోటీల్లో తెలంగాణ కంబైన్డ్ జిల్లాల జట్టులో చోటు దక్కించుకున్నాడు. 2022-23 సీజన్‌లో జరిగిన హెచ్‌సీఏ జోనల్స్ టోర్నీలో తెలంగాణ ఉమ్మడి జిల్లాల జట్టు తరుపున రెండు మ్యాచ్‌లో 287 పరుగులు, 2 వికెట్లు తీశాడు. ఇన్‌కం టాక్స్ శాఖ జట్టుపై 104 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 61 పరుగులు చేశాడు. ఇండియన్ సిమెంట్ జట్టుపై 44 పరుగులు, ఎవర్‌గ్రీన్ జట్టుపై 36 పరుగులు, ఒక వికెట్ తీశాడు. యాబీఐ జట్టుపై 33 పరుగులు,ఈస్ట్‌మారెడ్‌పల్లి జట్టుపై 9 పరుగులు ఒక వికెట్ తీశాడు. 2020లో నిర్వహించిన 3డే లీగ్‌లో 8 మ్యాచుల్లో 609 పరుగులు చేసి, ఆరు వికెట్లు పడగొట్టాడు. ఇదే ఏడాది నిర్వహించిన 2డే లీగ్‌లో జిల్లా జట్టు తరుపున ఆడి రాజు క్రికెట్‌పై 318 నాటౌట్(ట్రిపుల్ సెంచరీ), ఆదే ఏడాది జరిగిన డబ్ల్యూసీసీ జట్టుపై 329 (మరో ట్రిపుల్ సెంచరీ) సాధించి సరికొత్త రికార్డు సృష్టించాడు. 2021లో నిర్వహించిన 3డే లీగ్ ఆరు మ్యాచ్‌ల్లో 228 పరుగులు, 11 వికెట్లు తీసి ప్రతిభ చాటాడు.

గణేశ్‌కు ఘన సన్మానం

ప్రతిష్టాత్మక ఇంగ్లాండ్ 2వ కౌంటీలో స్థానం సంపాదించిన గణేశ్‌ను ఆదివారం జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని బోయపల్లి సమీపంలో గల ఎండీసీఏ మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ సంఘం ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతిభ గల క్రీడాకారులకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సురేశ్‌కుమార్, సభ్యులు చంద్రకుమార్‌గౌడ్, కోచ్‌లు గోపాలకృష్ణ, అబ్దుల్లా, సీనియర్ క్రీడాకారుడు ముఖ్తర్ పాల్గొన్నారు.



క్రికెటర్ గణేశ్‌ను సన్మానిస్తున్న ఎండీసీఏ సెక్రటరీ రాజశేఖర్, ప్రతినిధులు

ఇండియా జట్టుకు ఆడాలన్నదే లక్ష్యం

జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి రాజశేఖర్ కృషి, సురేష్‌కుమార్, కోచ్ అబ్దుల్లా ఇచ్చిన శిక్షణ వల్లే రంజీ జట్టుకు ఎంపికయ్యాను. రంజీ ట్రోఫీ సీనియర్ క్రీడాకారులు తిలక్‌వర్మ, సీవీ మిలంద్, రాహుల్‌సింగ్ సూచనలు, సలహాలు తీసుకున్నాను. ప్రతిష్టాత్మక ఇంగ్లాండ్ 2వ కౌంటీల్లో పాల్గొనే అవకాశం లభించడం సంతోషంగా ఉంది. జిల్లా క్రికెట్ సంఘం వల్లె ఈ స్థాయికి ఎదిగాను. భారత జట్టుకు ఆడాలన్నదే నా లక్ష్యం.

- గణేశ్, రంజీ క్రీడాకారుడు, మహబూబ్‌నగర్

మొదటి సారి అవకాశం



తెలంగాణ ఉమ్మడి జిల్లాల నుంచి జిల్లా క్రీడాకారుడికి కౌంటీకి అవకాశం రావటం మొదటి సారి. తాను జిల్లా క్రికెట్ సంఘం బాధ్యతలు చేపట్టి 15 ఏళ్లు అయ్యింది. ఉమ్మడి జిల్లా నుంచి రంజీ జట్టుకు 20 ఏళ్ల తరువాత జిల్లా నుంచి గణేశ్ ఎంపికయ్యేందుకు కృషి చేశాం. జిల్లా క్రీడాకారులు భారత జట్టుకు ఎంపిక కావాలన్నదే నా ఆకాంక్ష. ప్రతిభ గల క్రీడాకారులకు అండగా ఉంటాం.

- రాజశేఖర్, జిల్లా క్రికెట్ సంఘం సెక్రటరీ

లాభాలకు అడ్డదారులు

(5వ పేజీ తరువాయి)

కల్తీ చేయడంలో ఎక్స్‌పర్ట్‌ను తీసుకొచ్చి, లేబుల్ ఉండగానే బాటిల్‌లో మద్యాన్ని కల్తీ చేయిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. సీసాల మూతలు తీయించి, అందులో నాసిరకం మద్యం, స్పిరిట్ కలిపి కల్తీ చేస్తున్నారు. ఎక్కువ ధర మద్యం సీసాలో తక్కువ ధర మద్యాన్ని కలుపడం వల్ల అధిక లాభాలు గడించవచ్చని అలా చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల రూ.1500 విలువ గల మద్యం సీసా వద్ద రూ.300-400 వరకు లాభాలను గడిస్తున్నారని తెలుస్తోంది. పలువురు వ్యాపారులు చాలా రోజులుగా ఈ దందాకు తెరతీసినా ఎక్సైజ్ అధికారులు ఈ దిశగా తనిఖీలు చేయకపోవడంతో యథేచ్ఛగా సాగుతోంది. ఈ క్రమంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో రెండు బార్లనుంచి ఓ వైన్స్‌కు మద్యాన్ని తీసుకెళ్ళి విక్రయిస్తుండటంతో ఎక్సైజ్ అధికారులు రెండుబార్లతో పాటు ఆ వైన్స్‌ను మూడు రోజుల క్రితం సీజ్ చేశారు. సేల్స్ తక్కువగా ఉండే బార్లలో లైసెన్స్ ఫీజులో 10 రెట్ల కోటా పూర్తికాకపోతే ఆ కోటాలో ఎక్కువ మద్యం తీసుకువచ్చి, ఎక్కువగా సేల్ అయ్యే వైన్స్‌లో ఆ మద్యాన్ని విక్రయిస్తున్నారు. దీనిపై వచ్చే మార్జిన్ లాభాలలో ఇద్దరు చెరిసగం పంచుకుంటారు. ఇలా చేస్తున్న క్రమంలో ఎక్సైజ్ అధికారులకు వచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీలు నిర్వహించగా, బార్‌లకు సంబంధించిన కోటాలోని 30 కాటన్ల మద్యం లభించడంతో ఆ రెండు బార్లు, ఓ వైన్ షాపును సీజ్ చేశారు. బార్లకు చెరో రూ.2 లక్షలు, వైన్స్‌కు రూ.3.50 లక్షల జరిమానా విధించారు. కమిషనర్ కార్యాలయం నుంచి అనుమతులు వచ్చాక వీటిని పునఃప్రారంభించనున్నారు. అయితే పక్కా ఫిర్యాదుతో ఎక్సైజ్ అధికారులు ఈ దాడులు చేసినా.. ఉమ్మడి జిల్లాలో చాలాచోట్ల ఇలాంటి తతంగమే నడుస్తుందన్న విషయం స్పష్టమవుతోంది. వైన్స్‌లలో పర్మిట్ గదులను నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నా పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది. మందు బాబులను ఆకట్టుకునేందుకు ప్రతీ వైన్ షాపు పర్మిట్ గదిని బార్‌లా మార్చి వేశారు. ఈ విషయమై ఎక్సైజ్ అధికారులు ఎలాంటి తనిఖీలు నిర్వహించడం లేదు. కళ్ల ముందు అడ్డదారిన వ్యాపారం సాగిస్తున్నా చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. అందుకు నెలనెలా మామూళ్ల దండుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. ఇదిలా ఉండగా గోవా నుంచి జిల్లాలోకి పెద్ద ఎత్తున అక్రమ మద్యం వస్తోంది. అక్కడ మద్యం తక్కువ ధరకు తీసుకొచ్చి, ఇక్కడ విక్రయిస్తున్నారు. కృష్ణా చెక్ పోస్ట్ దగ్గర అడపాదడపా చేస్తున్న తనిఖీలో పెద్ద ఎత్తున మద్యం పట్టుబడుతున్నా.. గోవా మద్యం దిగుమతి మాత్రం ఆగడం లేదు.



మహబూబ్‌నగర్‌లోని ఓ వైన్ షాపులో గల మద్యం బాటిళ్లు

కొత్తబార్లకు పైరవీలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న బార్లకు అదనంగా కొత్త బార్ల కోసం కొందరు వ్యాపారులు పైరవీలు సాగిస్తున్నారు. లైసెన్స్ ఫీజు రెన్యూవల్ చేయని బార్ల స్థానంలో ఇటీవలే మహబూబ్‌నగర్, మక్తల్‌లో చెరో బార్ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. నెల రోజుల్లో మహబూబ్‌నగర్‌లో రెన్యూవల్ కాని(అవంతి) మరోబార్‌కు నోటిఫికేషన్ రానుంది. దీంతోపాటు ఇటీవల కొతగా దేవరకద్ర, మద్దూర్ మునిసిపాలిటీలు ఏర్పాటుకాగా అక్కడ ఒక్కో కొత్త బార్ రానుంది. దీనికి కూడా త్వరలోనే నోటిఫికేషన్ రానుంది. జనాభా ప్రాతిపదికన 15 వేల జనాభాకు ఒక బా ర్ ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఉంటుంది. 2015లో జనాభా ప్రాతిపదికన బార్లను కేటాయించారు. పదేళ్లలో మళ్లీ కొత్తవాటికి అవకాశం ఇవ్వలేదు. పాలమూరు కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం 10 బార్లు ఉన్నాయి. జనాభా లెక్కన కొత్తబార్లకు అవకాశం ఇస్తే మరో 6-8 వరకు బార్లు వచ్చే అవకాశం ఉంది. దీనికోసం కొందరు పైరవీలు సాగిస్తున్నారు. ప్రభుత్వం అనుమతిస్తే కొత్త మునిసిపాలిటీల్లో బార్లతో పాటు కార్పొరేషన్‌లో మరిన్ని బార్లు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే గల్లీకో బార్ వెలిసింది. కొత్తగా మరిన్ని బార్లు వస్తే మందుబాబులు బార్ల కోసం వెతుక్కోవాల్సిన అవసరం లేకుండా వాకబుల్ డిస్టెన్స్ పరిధిలోనే అందుబాటులోకి రానున్నాయి.

ఉబికి వస్తున్న నీరు

- సొరంగంలో సహాయక చర్యలకు ఆటంకం
- శిథిలాల తొలగింపులో బయట పడుతున్న సెగ్మెంట్ బ్లాకులు
- రెస్క్యూ సిబ్బందికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన ప్రత్యేకాధికారి శివశంకర్ లోతేటి



సెగ్మెంట్ బ్లాకుల మధ్యలో నుండి వస్తున్న ఊటనీరు పరిశీలిస్తున్న రెస్క్యూ సిబ్బంది

దోమలపెంట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం ఎడమ గట్టు సొరంగంలో (ట న్నెల్) ప్రమాద ఘటన జరిగి ఆదివారం నాటికి 44 రోజులు అవుతోంది. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి శివశంకర్ లోతేటి రెస్క్యూ బృందాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సొరంగంలో ప్రమాదం జరిగిన ఘటన ప్రదేశంలో రెస్క్యూ బృందాలు నిరంత రాయంగా చేపడుతున్న పనులు కొనసాగుతున్నాయన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో నిత్యం రెస్క్యూ బృందాలు 20 మీటర్ల మేర తవ్వకాలు చేపడుతూ, శిథిలాలను బయటకు తరలిస్తున్నామని తెలిపారు. సహాయక పనుల్లో పాల్గొనే బృందాల వారికి ఉన్నతాధికారులు సూచనలు సలహాలు ఇస్తూ పనుల్లో వేగం పెంచాలని ప్రభుత్వం విధించిన గడువులోగా శిథిలాల తొలగింపు పనులు పూర్తి చేసేందుకు అన్ని విభాగాలకు చెందిన రెస్క్యూ బృందాలు ముందుకు సాగాలన్నారు. పండుగలను సైతం లెక్క చేయకుండా కుటుంబాలకు దూరంగా ఉంటూ సహాయక చర్యల్లో పాల్గొంటున్న సిబ్బందికి వారి సేవలను కొనియాడుతూ శ్రీరామ నవ మి శుభాకాంక్షలు తెలిపారు, సమీక్షా సమావేశంలో ఆర్మీ అధికారలతో పాటు సింగరేణి మైన్స్ రెస్క్యూ మేనేజర్ బైద్య, ఎన్‌డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్‌రెడ్డి, హైడ్రా, రైల్వే అధికారి రవీంద్రనాథ్ జీఎస్ఐ, ఇరిగేషన్, జెపీ కంపెనీ ప్రాజెక్టు సీనియర్ ఇంజనీర్ సంజయ్‌కుమార్ పింగ్ వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

నీటిఊటతో పనులకు ఆటంకం



సొరంగంలో కూలీపడి కొట్టుకొచ్చిన సెగ్మెంట్ బ్లాకుల

సొరంగం ప్రమాద ఘటనకు ప్రాధాన కారణం నీటి ఊటనే అని జీఎస్ఐ, సీఎస్ఐ, ఎన్‌జీఆర్ఐ వివిధ సర్వేలు నిర్ధారించాయి. ప్రస్తుతం శిథిలాల తొలగింపు పనులు జరుగుతున్న 13.800 కిలో మీటర్ల వద్ద రెస్క్యూ బృందాలు తవ్వకాలు చేపడుతున్నారు. ఫిబ్రవరి 22న జరిగిన ప్రమాద ఘటనలో 8 మంది కార్మికులు శిథిలాల కింద చిక్కుకొని ప్రాణాలు వదిలారు. మార్చి 9న టీబీఎం ఆపరేటర్ గురుప్రీత్ సింగ్ మృతదేహాన్ని డీ2 ప్రాంతంలో వెలికితీయగా, మార్చి 25న ప్రాజెక్టు ఇంజనీర్ మనోజ్‌కుమార్ మృతదేహాన్ని 13.680 కిలో మీటర్ ఏరియాలో కనుగొన్నారు. డీ1, ప్రాంతాలను అత్యంత ప్రమాదకరమైన 13.936 కిలో మీటర్ల ప్రాంతాన్ని పరిగణించి 43 మీటర్ల వరకు కంచే నిర్మించారు. ఈ ప్రాంతంలోనే టీబీఎం మిషన్‌కు సంబంధించిన ఎర్త్ కట్టర్ శిథిలాల కింద కూరుకుపోయింది. మిగతా 6 మంది కార్మికుల కోసం తవ్వకాలు చేపడుతూ అన్వేషిస్తున్నారు. ప్రస్తుతానికి ఎటువంటి ఆనవాళ్లు కన్పించడం లేదని రెస్క్యూ బృందాల అధికారులు పేర్కొంటున్నారు. కన్వేయర్ బెల్ట్ పునురుద్ధరించిన నాటి నుంచి గడిచిన నాలుగు రోజుల్లో 153 మీటర్లు ఉన్న శిథిలాలను 80 మీటర్ల వరకు తొలగించారు. తవ్వకాలు జరుగుతున్న ప్రాంతంలో 15 అడుగుల నుంచి 25 అడుగుల ఎత్తుకు శిథిలాల పేరుకుపోయి ఉన్నాయి. క్రమంగా బురద మట్టిని తొలగించే కొద్ది సొరంగంలో నీటి ఊట ఉబికి వస్తుంది. నిమిషానికి 10 వేల లీటర్లకుపైగా ఊట నీరు వస్తుండటంతో పాటు శిథిలాల కింద టన్నుల కొద్ది బరువు ఉండే కూలిపడిన సెగ్మెంట్ బ్లాకులతో పాటు ఇనుప గడ్డర్లు వెలువడుతండటంతో సహాయక చర్యలకు కొంత ఆటంకంగా మారుతున్న ఇబ్బందులను అధిగమిస్తూ పనులు కొనసాగిస్తున్నారు. మరో వారం రోజుల్లో శిథిలాల తొలగింపు పూర్తి చేసేందుకు రెస్క్యూ బృందాల వారు కృషి చేస్తున్నారు.

సంక్షోభంలో సాగు



ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌లో నీరు తగ్గి మట్టి తేలుతున్న దృశ్యం

- జూరాల ప్రాజెక్టులో తగ్గుముఖం పడుతున్న వరద నీరు
- వారబందీ విధానాన్ని నిలిపివేసిన అధికారులు?
- ఈనెల చివరి నాటికి సాగునీరు ఇస్తేనే బయటపడనున్న పంట

అమరచింత, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): జూరాల ప్రాజెక్టు అడుగంటుతున్న కారణంగా సాగు సంక్షోభంలో పడినట్లు అనిపిస్తోంది. ప్రాజెక్టులో వరద నీరు తగ్గుముఖం పడుతుండటంతో అధికారులు జనవరి నుంచి వారబంధి పద్ధతిలో సాగునీటిని విడుదల చేస్తున్నారు. తీరా కర్ణాటక ప్రభుత్వం నుంచి రెండో విడత నీటిని దిగువకు వదలకపోవడంతో ప్రాజెక్టులో పూర్తిగా నీరు అడుగంటి పోతోంది. దీంతో అధికారులు వారబంధి పద్ధతిలో నీటిని వదిలే విషయంపై పునరాలోచించి గత సోమవారం నుంచి రెండు రోజులు మాత్రమే నీటిని వదిలి వారబంధి పద్ధతిని నిలిపివేస్తున్నట్లు తెలిసింది. దీంతో యాసంగిలో సాగు చేసిన రైతులు అయోమయంలో పడ్డారు.

35వేల ఎకరాల్లో సాగు

ఈ ఏడాది యాసంగిలో జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ, కుడి కాలువ పరిధిలో 35వేల ఎకరాల వరి సాగు చేశారు. బోరు బావులు, లిఫ్టుల కింద మరో 10 ఎకరాలను సాగు చేశారు. అధికారులు జనవరి నుంచి వారబంధి పద్ధతిలో ఈనెల చివరి వరకు నీరు విడుదల చేసినా పంట చేతికొచ్చే అవకాశాలు ఉన్నాయి. మూడు రోజుల క్రితం వారబంధి పద్ధతిని సైతం అధికారులు నిలిపివేశారు. కొందరు ముందుగా సాగుచేసుకున్న పంట చేతికి వచ్చే సమయం దగ్గర పడింది. కానీ ఆలస్యంగా సాగుచేసుకున్న వారి పంటలు వచ్చే నెల మొదటి వారంలో చేతికి వచ్చే అవకాశం ఉంది.

ఎమ్మెల్యేను నిలదీసిన రైతులు

పంట చివరి దశలో ఉన్న సమయంలో ప్రాజెక్టు అధికారులు ఒక్కసారిగా నీటిని నిలిపివేయడంతో ఆయా గ్రామాల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాలువ సమీపంలో అభివృద్ధి పనుల్లో పాల్గొనడానికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని నందిమల్ల, మస్తీపూర్, చంద్రమడ్ తదితర గ్రామాల రైతులు నీటి విడుదలపై నిలదీశారు. ఈనెల చివరి వరకు వారబంధి పద్ధతిలోనైనా సాగునీటిని విడుదల చేస్తే తమ పంటలు చేతికొస్తాయని ఎమ్మెల్యే ముందు తమ గోడును వినిపించారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రాజెక్టు ఉన్నతాధికారులతో మాట్లాడి సాగునీటి విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

కర్ణాటక నుంచి మరో మూడు టీఎంసీలు వస్తేనే

జిల్లా మంత్రి, ఎమ్మెల్యేల బృందం కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి మూడు టీఎంసీల నీటిని జూరాల ప్రాజెక్టుకు విడుదల చేయిస్తే యాసంగి పంట గట్టెక్కడంతో పాటు వేసవిలో తాగునీటి ఇబ్బంది కూడా తీరుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఈ విషయంపై జూరాల ప్రాజెక్టు ఈఈ జగన్మోహన్‌ను వివరణ కోరగా కర్ణాటక ప్రభుత్వం నుంచి మరో మారు వరద నీటిని దిగువకు వదిలితే సాగు, తాగునీటికి ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. ఉన్నతాధికారులు కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడుతున్నారని, వారబంధి పద్ధతిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఆయన చెప్పుకొచ్చారు.

పంట ఎండిపోయే పరిస్థితి వచ్చింది..



జూరాల ప్రధాన ఎడమ కాలువ సమీపంలో 8 ఎకరాల్లో వరి సాగు చేశాను. ప్రాజెక్టులో వరద నీరు రావడం లేదని ఎడమ కాలువ ద్వారా సాగునీటిని నిలిపివేస్తే చేతికి వచ్చే పంట ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి వారానికి నాలుగు రోజులు సాగునీటిని విడుదల చేయాలి.

- శ్రీనివాస్ రెడ్డి, రైతు , నందిమల్ల

చివరి దశలో నీటిని నిలిపి వేస్తే ఎలా..?



పంటలు చేతికందే దశలో సాగునీటిని నిలిపివేస్తే ఎలా..? ఏప్రిల్ చివరి వరకు సాగునీరు ఇవ్వాలి. అధికారులు ఈనెల చివరి వరకు ప్రధాన ఎడమ కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేస్తేనే పంటలు చేతికి వస్తాయి.. లేదంటే పెట్టుబడి కూడా వెళ్లని పరిస్థితి.

- కె. సత్యారెడ్డి, జూరాల ప్రాజెక్టు ఆయకట్టు రైతు

కల్యాణ వైభోగమే..


భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న ఆలయ పూజారి


సీతమ్మ వారికి మాంగళ్య ధారణ చేస్తున్న అర్చకుడు

- సిరసనగండ్లలో కనుల పండువగా సీతారాముల కల్యాణం
- శోభాయమానంగా స్వామివారి కల్యాణ మండపం
- ప్రభుత్వ లాంఛనాలతో స్వామి వారి కల్యాణం
- హాజరైన ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు

చారకొండ, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలో రెండవ అపర భద్రాద్రిగా పేరుగాంచిన సిరసనగండ్ల సీతారామచంద్ర స్వామి వారి కల్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో జరిగింది. దేవాలయంలో ఆదివారం ఆలయ చైర్మన్ దేరం రామశర్మ, ఈవో స్వర్గం ఆంజనేయులు ఆధ్వర్యంలో ఉదయం ఆలయ అర్చకులు సీతారామలక్ష్మణుల ఉత్సవ విగ్రహాలను డప్పు, మంగళ వాయిద్యాల నడుమ కల్యాణ మండపానికి తీసుకొచ్చారు. సీతారాముల మహా కల్యాణోత్సవాన్ని వేదపండితులు మధ్యాహ్నం బాజభజంత్రీల నడుమ కనుల పండువగా నిర్వహించారు. ప్రభుత్వ లాంఛనాలతో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు, పుస్తే, మెట్టెలు, ముత్యాల తలంబ్రాలను కల్యాణ మండపా నికి తీసుకొచ్చారు. స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు. అదేవిధంగా కల్యాణంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు ఠాగూర్ బాలాజీసింగ్, టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, అచ్చంపేట, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు దంపతులు, గుర్క జైపాల్ యాదవ్ పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశాక వారిని ఆలయ చైర్మన్, ఈవో శాలువాలతో సన్మానించారు. స్వామివారి కల్యాణ వేడుకలను తిలకించ డానికి వేలాది మంది భక్తులు తరలిరావడంతో ఆలయం రామనామస్మరణంతో మార్మోగింది. భక్తులు సీతారామచంద్ర స్వామి, ఆంజనేయస్వామి, శివాలయం, ముక్కిడి పోచమ్మతల్లి, మైసమ్మ తల్లి దేవాలయాలను దర్శించుకున్నా రు. ఉదయం స్వామి వారికి అభిషేకం, అర్చనలు, వేదపారాయణం కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రికి ప్రదోష రాజోపచార ములు, హనుమత్ సేవ కార్య క్రమాలు నిర్వ హిస్తున్నట్లు ఆలయ చైర్మన్ దేరం రామశర్మ తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరు గకుండా కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వెల్దండ సీఐ విష్ణు వర్ధన్ రెడ్డి ఎస్ఐ శంషోద్దీన్ భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, తహసీల్దార్ అద్దంకి సునీత, డీటీ విద్యాధరిరెడ్డి, వివిధ శాఖల అధికారులు ఆలయ మేనేజర్ నిరంజన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్‌గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్య యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మహేందర్, మాజీ ఎంపీపీ గుండె నిర్మల, విజేందర్‌గౌడ్, వివిధ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.


స్వామివారి ఉత్సవ విగ్రహాలు

నేడు చిన్నరథం (పూలతేరు)

సీతారామచంద్రస్వామి దేవాలయంలో సోమవారం ఉదయం స్వామి వారికి అభిషేకం, అర్చనాదులు, వేద పారాయణం, కుంకుమార్చన, రాత్రి ప్రదోష రాజోపచారములు, చిన్నరథం(పూలరథం) నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.


మాట్లాడుతున్న ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

సిరసనగండ్ల ఆలయ అభివృద్ధికి కృషి

చారకొండ, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : సిరసనగండ్ల సీ తారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి తన నిధుల నుంచి రూ. 2 కోట్లు కేటాయిస్తానని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ ఇచ్చా రు. దేవాలయ అభివృద్ధి కోసం రూ. 50 కోట్లు మంజూరు చేసేం దుకు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.

రాజకీయాలకు అతీతంగా ఆలయ అభివృద్ధికి పాటు పడాలి

- మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, గుర్క జైపాల్‌యాదవ్

రాజకీయాలకు అతీతంగా సిరసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని అచ్చంపేట, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, గుర్క జైపాల్ యాదవ్ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే దేవాలయ అభివృద్ధికి కృషి చేశామని అన్నారు. దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేయాలని వారు కోరారు.



కల్యాణం.. కమనీయం..

భద్రాద్రిలో వైభవంగా సీతారాముల పరిణయం

దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాచలంలో సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించగా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

భక్తి పారవశ్యంలో సినీనటి కొణిదెల నిహారిక


ముత్యాల తలంబ్రాలు తీసుకొస్తున్న దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ

కల్యాణ వేడుకలో సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు, డిప్యూటీ సీఎం భట్టి దంపతులు

టీటీడీ తరపున పట్టువస్త్రాలు సమర్పిస్తున్న చైర్మన్ బీఆర్ నాయుడు


కల్యాణం అనంతరం తిరువీధి సేవకు బయలుదేరిన సీతారాములు


రామాలయంలో అర్చక బృందంతో సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు

ప్రజల్లోకి కేంద్ర పథకాలు

- మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ
- ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు


మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎంపీ డీకే అరుణ అన్నారు. బీజేపీ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా జిల్లా కార్యాల యంలో ఆదివారం అధ్యక్షుడు పి.శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎంపీ పార్టీ జెం డాను ఎగురవేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. ఈ నెల 25వరకు గావ్ చలో.. బస్తీచలో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వన్ ఎలక్షన్‌పై ప్రజల్లో అవగాహన కల్పిస్తారని చెప్పారు. వక్ఫ్ బిల్లుతో ముస్లింలకు ఎలాంటి నష్టం లేదన్న విషయాన్ని వారికి అవగా హన కల్పించనునట్లు తెలిపారు. అనంతరం శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియ చేశారు. కార్యక్రమంలో పద్మజారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జయశ్రీ, పడాకుల బాలరాజు, నాగేశ్వర్‌రెడ్డి, బురుజు రాజేందర్‌రెడ్డి, పాండు రంగారెడ్డి, అంజయ్య, కిష్టా్య నాయక్, కుర్వ రాములు, సాహితీరెడ్డి పాల్గొన్నారు.

సనాతన ధర్మ రక్షణ కోసం కృషి

- ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి, ఆదిపరాశ్రీ స్వామీజీ


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి, ఆదిత్యపరాశ్రీ స్వామీజీ

మూసాపేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : సనాతన ధర్మ అభివృద్ధి, ధర్మ రక్షణ కోసం అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని తుంకినిపూర్‌లో శివాజీ విగ్రహన్ని ఎమ్మెల్యేతో పాటు బిజ్వార్ అంబాత్రాయ పీఠాధిపతి ఆదిత్య పరాశ్రీ స్వామీజీ హాజరై ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శివాజీ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. స్వామీజీ మాట్లాడుతూ ప్రాచీన యుగం నాటి నుంచి సనాతన ధర్మం ఎంతో గొప్పదని, ధర్మ రక్షణ కోసం పార్టీలకతీతంగా తప్పకుండా ముందుకుసాగాలన్నారు. అంతకు ముందు గ్రామంలో హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. కార్యక్రమంలో కొండ ప్రశాంత్‌రెడ్డి, ఎం.యాదిరెడ్డి, బాలన్న, శెట్టి చంద్రశేఖర్, బగ్గికృష్ణయ్య, నర్సింహులు, తిరుమల రాములు, మధుసాగర్, సంపత్‌కుమార్‌గౌడ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అమరచింత వాసికి సీపీఎం కేంద్ర కమిటీలో చోటు

- అంచెలంచెలుగా ఎదిగిన జాన్ వెస్లీ


మధురైలో జాన్ వెస్లీని కలిసి అభినందిస్తున్న అమరచింత సీపీఎం నాయకులు

అమరచింత, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : అమరచింతకు చెందిన జాన్ వెస్లీకి ఇటీవల సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పదవి వరించి మూడు నెలలు గడవకముందే తాజాగా జాన్ వెస్లీకి కేంద్ర కమిటీలో చోటు దక్కింది. ఈ మేరకు 5 రోజులుగా తమిళనాడు రాష్ట్రం మధురైలో కొనసాగుతున్న సీపీఎం 24వ జాతీయ మహాసభలో జాతీయ కమిటీ సభ్యుడిగా జాన్‌వెస్లీ పేరును ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.

కుటుంబ నేపథ్యం

నిరుపేద కుటుంబమైన జాన్ వెస్లీ తల్లిదండ్రులు అమరచింత ఎస్సీ కాలనీలోని ఎంపీ కార్మెల్ చర్చి ఎదురుగా చిన్న పాటి ఇంట్లో ఉండేవారు. మొదటి నుంచి చిన్నపాటి వ్యవసాయం చేస్తూ.. బీడీ పని చేస్తూ.. జీవనం కొనసాగించేవారు. జాన్ వెస్లీ తండ్రి మోజెస్, తల్లి బేతమ్మలకు ఐదుగురు సంతానం కాగా.. జాన్ వెస్లీ నాలుగో కుమారుడు. పదో తరగతి వరకు అమరచింత ప్రభుత్వ హై స్కూల్లో చదువుకుని ఇంటర్ ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పూర్తి చేశాడు. డిగ్రీ గద్వాల ఎంఎల్‌డి కళాశాలలో పూర్తి చేసిన జాన్ వెస్లీ... విద్యార్థి దశ నుంచే దొరల పెత్తనం, పాలేరు ఉద్యమానికి ఆకర్షితులై కమ్యూనిస్టు పార్టీ విద్యార్థి ఉద్యమాల్లో పాల్గొన్నారు. మొదట ఆర్ఎస్‌యూ, పీడీఎస్‌యూ, డీవైఎఫ్ఐ, కేవీపీఎస్‌లో పని చేశాడు. పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శిగా, డీవైఎఫ్ఐ ఉమ్మడి రాష్ట్రంలో రాష్ట్ర కార్యదర్శిగా, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీ పని చేశాడు. డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న సమయంలో యుగోస్లావియా దేశంలో జరిగిన అంతర్జాతీయ యూత్ ఫెస్టివల్‌లో డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి హోదాలో ఆ దేశ సభలో జాన్ వెస్లీ పాల్గొన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా దళితుల సమస్యలపై పెద్ద ఎత్తున జాన్‌వెస్లీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేసినందుకు గాను అప్పటి ప్రభుత్వాలు జస్టిస్ పున్నాయ కమిషన్, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తీసుకొచ్చాయని పార్టీ వర్గాలు చెబుతుంటారు. ప్రస్తుతం సీపీఎం రాష్ట్ర కార్యదర్శిగా జాన్‌వెస్లీ కొనసాగుతున్నారు. కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎంపికైన జాన్ వెస్లీకి మండల కార్యదర్శి జీఎస్ గోపి, రాజు నాయకులు ఆర్ఎన్ రమేష్, వెంకటేష్, బుచ్చన్న, శ్యాంసుందర్, రవి తదితరులు తమిళనాడు రాష్ట్రం మధురై మహాసభలో కలిసి అభినందించారు.

శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌కు ఆహ్వానం


తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ముదిరాజ్‌ను పూలే విగ్రహావిష్కరణకు ఆహ్వానిస్తున్న దళిత, బీసీ సంఘాల నాయకులు

బిజినేపల్లి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో ఈనెల 9న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో భాగంగా చేపట్టిన పూలే విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ముదిరాజ్‌ను దళిత, బీసీ సంఘాల నాయకులు ఆహ్వానించినట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో ఆదివారం కలిసి పూలే విగ్రహావిష్కరణకు ఆహ్వానించి పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సన్మానించినట్లు బీసీ సంఘం నాయకుడు గంగనమోని కిరణ్, దళిత బహుజన సంఘాల నాయకుడు మంగి విజయ్, విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్షుడు అంతటి రాజేందర్ గౌడ్ తెలిపారు. సామాజిక ఉద్ధరణకు జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి హాజరవుతానని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ముదిరాజ్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. బీసీ సంఘం మండల అధ్యక్షుడు సత్యశీల సాగర్, సిద్దుల శివ ఉన్నారు.

తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక


రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవి


రాష్ట్ర కార్యదర్శి అరుణ్‌కుమార్

నారాయణపేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ) రాష్ట్ర కార్యవర్గాన్ని నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర రెండో మహాసభలో ఎన్నుకున్నారు. కార్యవర్గాన్ని టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హన్మేష్ ప్రతిపాదించగా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులు రోజురోజుకు హరించబడుతున్నాయన్నారు. కార్మికుల వైపు ఉండాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారుల వైపు, పెత్తందారులవైపు ఉంటూ కార్మికులను మోసం చేస్తున్నాయని విమర్శించారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేస్తామన్న కాంగ్రెస్ హామీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఊసే ఎత్తడం లేదన్నారు. అనంతరం నూ తన కార్యవర్గంలో రాష్ట్ర అధ్యక్ష, కార్య దర్శులుగా కొత్తపల్లి రవి (మహబూబ్‌నగర్), పట్నం అరుణ్‌కుమార్ (వనపర్తి), ఉపాధ్యక్షులుగా ఎం.వెంకన్న (నిజామాబాద్), ఎదురింటి నర్సిములు (నారాయణపేట), వెంకట్రాములు (మహబూబ్‌నగర్), ఏదుట్ల కుర్మయ్య (వనపర్తి), సహాయ కార్యదర్శులుగా రాందాస్ (ఖమ్మం), గోపాల్‌రావు (కొత్తగూడెం), గట్టమ్మ(వనపర్తి), రమేష్ (కామారెడ్డి), కోశాధికారిగా చంద్రాములు (గద్వాల్)తో పాటు, 22 మందిని రాష్ట్ర కమిటీలో సభ్యులుగా ఎన్నుకున్నారు.

జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ టోర్నీకి ఎంపిక


సాయివివేక్


మహ్మద్ నవాజ్

మహబూబ్‌నగ ర్ స్పోర్ట్స్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): ఒడిశా రాష్ట్రంలో ఈ నెల 8 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి సబ్ జూనియర్ హ్యాండ్‌బాల్ టోర్నీలో పాల్గొనే రాష్ట్ర బాలుర జట్టుకు జిల్లా కేంద్రానికి చెందిన కేంద్రీయ విద్యాలయ విద్యార్థి సాయివివేక్, లిటిల్ స్కాలర్స్ విద్యార్థి మహ్మద్ నవాజ్ ఎంపికయ్యారు. జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ టోర్నీకి ఎంపికావడంపై జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం ప్రతినిధులు రజనీ కాంత్‌రెడ్డి, జియావుద్దీన్. అహ్మద్ హుస్సేన్, ప్రదీప్‌కుమార్, ప్రణయ్ అభినందించారు. టోర్నీలో ప్రతిభ చాటి రాష్ట్ర జట్టు విజయానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

భక్తిశ్రద్ధలతో మైసమ్మ దేవతకు పూజలు


పూజలందుకున్న అమ్మవారు

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని నాయినోనిపల్లి గ్రామ శివారులో మైసమ్మ తల్లికి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ ఆదివారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఈ ఆదివారం దాదాపు పదివేల మంది భక్తులు మైసమ్మ దేవతను ద ర్శించుకొని తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తుల నుంచి హుండీ ద్వారా రూ.37వే లు, టికెట్ల ద్వారా రూ. 15,550 మొత్తం 52,555 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, ఈవో రామేశ్వర్‌శర్మలు తెలిపారు.

ఇంటర్వ్యూ..

సదరం ధ్రువీకరణ కోసం నిరంతరాయంగా స్లాట్ బుకింగ్

- లక్ష్మయ్య, ఐకేపీ డీపీఎం



మన్ననూర్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పరిధిలో అర్హత కలిగిన దివ్యాంగులందరికీ పింఛన్ల మంజూరీ కోసం నిరంతరం సదరం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ఉంటుందని ఐకేపీ డీపీఎం లక్ష్మయ్య అన్నారు. ఈ విధానం ఫిబ్రవరి 16 నుంచి అమల్లోకి వచ్చిందని ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

సదరం స్లాట్ బుకింగ్‌లు ప్రతీ నెలా మొదటి వారంలో ఉండేవి కదా, యూడీఐడీ స్లాట్ బుకింగ్‌లు దివ్యాంగులు ఎలా చేసుకోవాలి

సదరం స్లాట్ బుకింగ్స్ గతంలో ప్రతీనెలా మొదటి వారంలో ఉండేవి. ఇచ్చిన స్లాట్స్ వరకే జిల్లా వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులు బుక్ చేసుకునే అవకాశం ఉండేది. ప్రస్తుతం యూడీఐడీ కార్డు అనేది దివ్యాంగులకు దేశ వ్యాప్తంగా ఒకే కార్డుగా రూపొందించారు. ఈ విధానంలో అన్ని మీసేవా కేంద్రాల్లో ఎప్పుడైనా వారికున్న వైకల్యం తెలుపుతూ ఆ విభాగంలో స్లాట్స్ బుక్ చేసుకోవచ్చు. బుక్ చేసుకున్న వారి ఫోన్ నంబరుకే క్యాంపు తేదీ సందేశం వెళుతుంది. వారికి ఇచ్చిన తేదీ రోజున సంబంధిత డాక్టర్ పరీక్షించి వైకల్య శాతాన్ని నిర్ధారిస్తారు.

ఎన్ని రకాల అంశాలపై స్లాట్‌లు బుక్ చేసుకోవచ్చు.

యూడీఐడీలో 21 రకాల డిజేబిలిటీకు స్లాట్ బుక్ చేసుకునే అవకాశాన్ని డీఆర్‌డీవో కల్పించింది. స్లాట్‌లు బుక్‌చేసే విధానంపై జిల్లాలోని అన్ని మీసేవా కేంద్రాల వారికి అవగాహన తరగతులను గూగుల్ మీట్ ద్వారా నిర్వహించాం

జిల్లాలో ఎంత మంది లబ్ధిదారులకు పింఛన్లు అందుతున్నాయి.

జిల్లా పరిధిలో లక్షా 8 వేల మంది లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ జరుగుతుండగా, 64 వేలు తపాలాశాఖ ద్వారా 44 వేలు బ్యాంకు ఖాతాల ద్వారా పింఛన్ డబ్బుల చెల్లింపు జరుగుతోంది.

కొత్తగా వృద్ధాప్య పింఛన్లు మంజూరీ జరుగుతోందా.

ప్రస్తుతం కొత్త వృద్ధాప్య పింఛన్ల మంజూరీ లేదు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాక 57 ఏళ్లు నిండిన వారందరూ స్థానిక ఎంపీడీవో కార్యాలయాల ద్వారా దరఖాస్తులను స్వీకరించి అర్హులైన వారికి వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేస్తాం.

న్యూస్ బాక్స్

9న పశువుల సంత వేలం

తెలకపల్లి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 9న పశువుల సంత వేలం వేయనున్నట్లు ఈవో భాస్కర్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జరిగే పశువుల సంత వేలం 2025-26 గాను మూడుసార్లు నిర్వహించగా మద్దతు ధర రానందున జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు తిరిగి చివరిసారిగా ఈ నెల 9న బుధవారం ఉదయం 11గంటలకు గ్రామ పంచాయతీ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించబడును. నియమ నిబంధనల కోసం గ్రామపంచాయతీ కార్యాలయం పనివేళల్లో వేలం పాటలో పాల్గొనే వారు సంప్రదించవచ్చునని ఈవో భాస్కర్ తెలిపారు.

జక్కుల హరితకు డాక్టరేట్ పట్టా

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రానికి మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ, జక్కుల లక్ష్మీల దంపతుల కుమార్తె హరిత మెడికల్ పట్టా పొందారు. హరిత మహబూబ్‌నగర్‌లోని ఎస్‌వీఎస్ మెడికల్ కళాశాలలో మెడిసిన్ చదువు పూర్తి చేసింది. ఈ నెల 3న వైస్ చాన్సలర్ డాక్టర్ పీవీ.నందకుమార్‌రెడ్డి, డాక్టర్ కేజే.రెడ్డి చేతుల మీదుగా హరితకు ఎంబీబీఎస్ పట్టాను అందజేశారు. డాక్టరేట్ పట్టాపొందిన హరితను కుటుంబ సభ్యులు, బంధువులు అభినందిం చారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

వంగూరు, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తుమ్మలపల్లిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తర్నికంటి వెంకటయ్య కుటుంబాన్ని ఆదివారం పూర్వ విద్యార్థులు పరామర్శించారు. 1988-89 సంవత్సరం చెందిన పదవ తరగతి బ్యాచ్ మిత్రులు. మిత్రుడు వెంకటయ్య మృతి చెందడం పట్ల తోటి మిత్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వారు తమ వంతుగా రూ. 35 వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో రాజరంగారావు, ధర్మరాజు, భక్తవత్సలు, లింగయ్య, శ్రీను పాల్గొన్నారు.

కార్మిక ఉద్యమాలకు స్ఫూర్తి బీ.టీ.రణదివే

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు బీ.టీ.రణదివే కార్మిక ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచాడని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ కొనియాడారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గాంధీపార్కులో సీఐటీయూ ఆధ్వర్యంలో బీ.టీ.రణదీవే 35వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న బీ.టీ.రణదివే సీఐటీయూ స్థాపించిన మొదటగా టెక్స్‌టైల్, రైల్వే కార్మికుల కోసం నిరంతరం పోరాటాలు చేసి వారి హక్కుల సాధన కోసం కృషి చేశారని పేర్కొన్నారు. కార్మిక పోరాటాల్లో భాగంగా జైలుకు వెళ్లిన బీ.టీ.రణదివే అక్కడ కూడా ఖైదీల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించారన్నారు. కార్యక్రమంలో కార్మికులు వెంకటయ్య, రాధాకృష్ణ, రాజు, సురేష్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో సీతారాముల కల్యాణానికి పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి దంపతులు



జిల్లా కేంద్రంలో శ్రీసీతారాముల కల్యాణం కార్యక్రమం వద్ద అన్న ప్రసాదం పంపిణీ చేసిన మున్నూరు కాపు సంఘం బృందం



లింగాల మండల కేంద్రంలోని కోదండ రామాలయంలో సీతారాముల కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

శ్రీరాముడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు

- పాల్గొన్న ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ప్రముఖులు

నాగర్‌కర్నూల్ టౌన్/ అచ్చంపేట/ కొల్లాపూర్/ వంగూరు/ తాడూరు/ దోమలపెంట/ మన్ననూర్/ బిజినేపల్లి/ తెలకపల్లి/ తిమ్మాజిపేట/ ఉప్పునుంతల/ ఊర్కొండ/ పెద్దకొత్తపల్లి/ వెల్దండ/ కోడేరు/ అమ్రాబాద్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : ధర్మే పరమావధిగా జీవించిన సీతారాముడి ఆశీస్సులు సమాజంలోని ప్రతీ ఒక్కరిపై ఉండాలని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం శ్రీరామ నవమి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సీతారా ముల కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీసీతారామస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీ కందాడై వరదాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామివారి కల్యాణానికి స్థానిక ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి సరితా దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించి వేడుకను జరిపించారు. ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి కళ్యాణంలో మొదటగా వేద పండితుల మంత్రోచ్ఛరణతో విశ్వక్సేన ఆరాధన అనంతరం రక్షా బంధనం, మహా సంకల్పం, యజ్ఞోపవీత ధారణ, జీలకర్ర బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాలు క్రతువును వైభవంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవంలో పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వేడుకల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ శ్రీనివాస్ యాదవ్, సీఐ కనకయ్య, ఎస్‌ఐ గోవర్ధన్ ఆధ్వర్యంలో పోలీసు భద్రత నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, మాజీ వార్డు కౌన్సిలర్లు బాదం సునీత నరేందర్, తీగల సునేంద్ర, అర్చకులు పాల్గొన్నారు.

● అచ్చంపేట నియోజకవర్గ వ్యాప్తంగా సీతారాముల కల్యాణమహోత్సవం కనుల పండువగా జరిగింది. లింగాల రామాలయం, అమ్రాబాద్ కోదండ రామాలయం, ఉప్పునుంతల రామగట్టు, బల్మూరు మండలంలోని ప్రధాన ఆలయాలలో సీతారాముల కల్యాణం జరిగింది. అచ్చంపేట పట్టణంలోని భ్రమరాంబికా దేవి, కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆలయాల అధ్యక్షుడు పోకల శ్రీధర్, చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. దోమలపెంట, ఈగలపెంట, పాతాలగంగ, వటువర్లపల్లి, సార్లపల్లి, కుడిచింతలబావి గ్రామాలలో దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మన్ననూరు అంబేడ్కర్ కాలనీలోని రామాలయంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

● కొల్లాపూర్ రామ మందిరంలో పురోహితులు రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో భక్తులు శ్రీరామున్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు నరసింహారావు, నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొల్లాపూర్ పట్టణంలోని శివాలయంలో ఆదివారం బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ బీజేపీ, ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సీఎం స్వగ్రామంలో ఘనంగా వేడుకలు

వంగూరు : మండలంలోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి సోదరులు ఎనుముల కొండల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వ్యవసాయ రైతు కమిషన్ సభ్యుడు కేవీఎన్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కేవీఎన్‌రెడ్డి దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఎస్‌ఐ మహేందర్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

● తాడూరు మండలంలోని గ్రామాల్లో సీతారాముల కల్యాణం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. గుట్టలపల్లి గ్రామంలో నాగర్‌కర్నూల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లపురెడ్డి ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం జరగగా, ఐతోల్ గ్రామంలో ఎస్‌వీఎస్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణారెడ్డి, రాంరెడ్డిల చేతుల మీదుగా కల్యాణ వేడుకలు కొనసాగాయి. పాపగల్ గ్రామంలో ప్రముఖ వ్యవసాయ శాఖ రిటైర్డు పరిశోధకులు జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణం నిర్వహించారు.

● బిజినేపల్లి మండలం లట్టుపల్లి జగినతండాలోని రామాలయంలో, గంగారంలోని పురాతన సీతారాముల ఆలయంలో, పాలెంలోని రామాలయంలో ఆదివారం శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా మానునాయక్, అంజలి దంపతులు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు సుహాసన్‌రెడ్డి దంపతులు, మాజీ సర్పంచ్ శేఖర్‌రెడ్డి దంపతులు, హరీశ్వర్ రెడ్డి దంపతులు, వీరేష్ దంపతులు వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.

● ఊర్కొండ మండలం ఊర్కొండపేట అభయాంజనేయస్వామి ఆలయం ప్రాంగణంలో సీతారాముల కల్యాణం వైభవంగా జరిపించారు. ఆలయ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, ఆలయం అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

● పెద్దకొత్తపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లోని దేవాలయాల్లో సీతారాముల కల్యాణ మహోత్సవం కనుల పండువగా జరిపించారు. పెరుమాళ్లపల్లి ఆలయంలో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పూజలు నిర్వహించారు. మరికల్ గ్రామంలో మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ పాల్గొన్నారు.

● వెల్దండ మండలం బొల్లంపల్లి, చెదురుపల్లి గ్రామాలలో సీతారాముల కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి సతీసమేతంగా హాజరయ్యారు.

● కోడేరుతో పాటు రాజాపూర్, ఎత్తం, నర్సాయిపల్లి తదితర గ్రామాలలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. రాజాపూర్ గ్రామంలో కల్యాణ మహోత్సవానికి సైబరాబాద్ నార్కోటిక్స్ బ్యూరో డీఎస్పీ చీమర్ల హరిచంద్రారెడ్డి వసంత, చీమల సరళ ప్రభాకర్‌రెడ్డి, మన్నె ప్రశాంతి, సాయి ఈశ్వర్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. సుదూర ప్రాంతాల్లో ఉండే వారు సొంతూళ్లకు వచ్చారు.



జిల్లా కేంద్రంలో శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ప్రముఖులు



ఐతోల్ గ్రామంలో సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న డాక్టర్ కృష్ణారెడ్డి దంపతులు



పెద్దకొత్తపల్లి : పెరుమాళ్లపల్లి ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి



వటువర్లపల్లిలో సీతారాముల కల్యాణం



తిమ్మరాసిపల్లిలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి



వంగూరు :కొండారెడ్డిపల్లిలో స్వామి వారికి పట్టు వస్త్రాలు తెస్తున్న కేవీఎన్‌రెడ్డి దంపతులు



అచ్చంపేట : సీతారాములకు తలంబ్రాలు పోస్తున్న ఆలయ కమిటీ అధ్యక్ష దంపతులు



కొల్లాపూర్‌లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, బీజేపీ, ఏబీవీపీ నాయకులు

కార్యకర్తల కృషితోనే కేంద్రంలో అధికారం

- బీజేపీ ఆవిర్భావ వేడుకల్లో పార్టీ జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రావు

కందనూలు, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : కార్యకర్తల కృషి వల్లే కేంద్రంలో మూడు సార్లు నరేంద్రమోదీ నేతృత్వంలో బీజేపీ మూడు సార్లు అధికారంలో కొనసాగుతోందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వేములనరేందర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పార్టీ జెండావిష్కరణ చేశారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి నేటికీ 46 సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలిపారు. ఎంతో మంది పార్టీ కోసం, సిద్ధాంతం కోసం తమ జీవితాలను పణంగా పెట్టి పని చేయడం వలన దేశంలో నరేంద్రమోదీ నేతృత్వంలో మూడవసారి అధికారంలో ఉన్నామని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● కొల్లాపూర్ పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కేతూరి నారాయణ ఆధ్వర్యంలో ఆ పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సందు రమేష్, రాష్ట్ర నాయకులు తమటం శేఖర్ గౌడ్ కొల్లాపూర్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ధనుంజయ్ గౌడ్, సాయి కృష్ణ గౌడ్, కడతల కృష్ణ, కల్వనరెడ్డి, భాస్కర్‌గౌడ్, గడ్డం శ్రీరామ్, పిన్నం శెట్టి శివ, మహేష్, బొమ్మరిల్లు భాస్కర్, పరమేష్, శివకృష్ణ, మద్దిలేటి, నవీన్, శ్రీనివాస్‌రావు, బాలపీర్, రాజు, ఇమ్రాన్ పాల్గొన్నారు.

● అచ్చంపేటటౌన్ : పట్టణంలోని బస్టాండ్ సమీపంలో బీజేపీ జెండాను పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండు శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పార్టీని గెలిపించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్య నాయక్, నాయకులు మండికారి బాలాజీ, రేణయ్య, సైదులు యాదవ్, శ్రీను నాయక్, రాంచంద్రయ్య, రవీందర్, గోలి రేణయ్య పాల్గొన్నారు.

● ఊర్కొండ : మండల కేంద్రంతో పాటు రేవల్లి గ్రామంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, పరశురాములు, వెంకట్ ఉన్నారు.

● వెల్దండ : బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ జెండాను మండలశాఖ అధ్యక్షుడు కుర్మిద్ద యాదగిరి ఆవిష్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు యెన్నం శేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, నాయకులు జంగయ్య యాదవ్, గుద్దటి రామస్వామి, తంబాలు, విష్ణు, కృష్ణారెడ్డి, శ్రీశైలం, శ్రీనివాస్‌రెడ్డి, కొండల్, యాదగిరి, కుమార్, రమేష్, రమేష్, గెల్వయ్య, అనిల్ ఉన్నారు.

● అమ్రాబాద్‌లో అంబేడ్కర్ కూడలి వద్ద బీజేపీ పతాకాన్ని ఆవిష్కరించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు, బీజేపీ మండల నాయకులు, విభాగాల నాయకులు పాల్గొన్నారు.



బీజేపీ జెండా ఆవిష్కరిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రావు

ఘనంగా మాజీ ఎమ్మెల్యే మర్రి జన్మదిన వేడుకలు

బిజినేపల్లి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఆదివారం నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు పులేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పదేళ్ల పాటు ఎమ్మెల్యేగా మర్రి జనార్దన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. రాబోయ్యే రోజుల్లో కందనూలు గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. వారి వెంట మాజీ వైస్ ఎంపీపీ చిన్నారెడ్డి, మాజీ మండల రైతు బంధు అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు తిరుపతిరెడ్డి, చీర్లం బాలస్వామి, ఆయా గ్రామాల బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. అలాగే హైదరాబాద్‌లోని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిని బీఆర్‌ఎస్ యువజన మండల అధ్యక్షుడు ముడావత్ రాము నాయక్, ముడావత్ వంశీ నాయక్, మాజీ సర్పంచ్ లింబ్యానాయక్‌లు గిరిజన యువకులతో కలిసి ఆయనతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు.



బిజినేపల్లి అంబేడ్కర్ చౌరస్తాలో మర్రి జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసిన బీఆర్‌ఎస్ నాయకులు

కల్వకుర్తి ప్రాంతంలో మోస్తరు వర్షం

కల్వకుర్తి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : కల్వకుర్తి పట్టణంతో పాటు పలు గ్రామాల్లో సాయంత్రం మేఘావృతమై వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు ఎండ కొట్టగా ఆ తర్వాత ఒక్కసారిగా వర్షం కురిసింది. కల్వకుర్తి పట్టణంతోపాటు మండల పరిధిలోని మార్చాల, కుర్మిద్ద తదితర గ్రామాల్లో అరగంటకు పైగా వర్షం కురిసింది.

విజయవంతం చేయాలి

అచ్చంపేటటౌన్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 134వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని అంబేడ్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు శ్రీశైలం అన్నారు. ఆదివారం పట్టణంలోని టంగాపూర్ కాలనీలో అంబేడ్కర్ జయంతి ఉత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14న పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఉదయం 9గంటలకు జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాయకులు నారాయణ, శ్యాంసుందర్, బాలస్వామి, విష్ణు, పర్వతాలు, వెంకటస్వామి, నిరంజన్, పుల్లయ్య పాల్గొన్నారు.


విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు

కొల్లాపూర్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : కొల్లాపూర్ మండల పరిధిలోని అమరగిరి గ్రామంలో కొల్లాపూర్ పీజీ సెంటర్ విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపు నిర్వహించారు. క్యాంపులో భాగంగా ఆదివారం గ్రామంలో విద్యార్థులకు డ్రాయింగ్, క్విజ్ పోటీలను ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డ్రాయింగ్ క్విజ్ పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేయనున్నారు. ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సంతోష్ కుమార్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా కళాకారుడు గుడిపల్లి రవికి ఘన సన్మానం

నాగర్‌కర్నూల్ టౌన్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): ఇటీవలే పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ అందుకున్న ప్రజా కళాకారుడు గుడిపల్లి రవిని పూలే, అంబేడ్కర్ జాతర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘన సన్మానించారు. పట్టణంలోని బాబు జగ్జీవన్‌రాం భవన్‌లో నిర్వహించిన ప్రజా కళాకారుల సమావేశంలో డాక్టర్ గుడిపల్లి రవిని శాలువా, పూల మాలలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పూలే అంబేడ్కర్ జాతర కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి శివప్రసాద్ మాట్లాడుతూ అణగారిన వర్గాల చెందిన గుడిపల్లి రవి ప్రజా కళాకారుడిగా పని చేస్తూ ఉన్నత విద్యను చదివి డాక్టరేట్ అందుకోవడం హర్షనీయమన్నారు. గుడిపల్లి రవి పాటలు ఎందరో కళాకారులకు స్ఫూర్తిదాయకంగా నిలిచాయని పేర్కొన్నారు. ఈ నెల 23న జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన పూలే అంబేడ్కర్ జాతరలో ప్రజా కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బోరు మోటారు ప్రారంభం



మన్ననూరులో తాగునీటి బోరు మోటారును ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మన్ననూర్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోని నందిగడ్డ కాలనీలో తాగునీటి బోరు మోటారును గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తుల్యానాయక్ ఆదివారం ప్రారంభించారు. కాలనీలో తాగునీటి కొరత తీర్చాలని గ్రామస్థుల విన్నపం మేరకు, స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తన సొంత నిధులతో బోరును వేయించారు. అట్టి బోరు ద్వారా తాగునీటి సరఫరా కోసం స్థానిక నేతలు మోటారును ప్రారంభించారు. తాగునీటి సరఫరాకు కృషి చేసిన ఎమ్మెల్యేకు కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కోఆప్షన్ మాజీ సభ్యుడు రహీం, కాంగ్రెస్ నాయకులు రాజేంద్రప్రసాద్, సంభు వెంకట్‌రమణ, జూలూరి సత్యనారాయణ, కృష్ణయ్య, రాజారాం, శివాజీ, రాజు, సైదులు శంకరయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

'పేదల ఆకలి తీర్చేందుకే సన్నబియ్యం'


పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : పేద ప్రజలు ఆకలి తీర్చేందుకు కోసమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లె ఈశ్వర్‌రెడ్డి, ఇమామ్‌గౌడ్, బొల్లె విష్ణులు అన్నారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ సూచన మేరకు ఆదివారం మరికల్ గ్రామంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో డీలర్ నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్ట రాముడు, పుట్ట చిన్నయ్య, కాకం అశోక్, వెంకటస్వామి, బీరం చంద్రారెడ్డి, నక్కస్వామి, కుర్మయ్య, జాంగీర్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

కల్వకుర్తి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : శ్రీరామనవమి వేడుకలను కల్వకుర్తి పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని తిమ్మరాసిపల్లి, తర్నికల్, పంజుగుల తదితర గ్రామాల్లో శ్రీరామనవమిని పురస్కరించుకుని సీతరాముల కల్యాణోత్సవాన్ని వేద బ్రాహ్మణుల మధ్య ఘనంగా జరిపారు. తిమ్మరాసిపల్లిలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, పలువురు నాయకులు హాజరై పూజలు నిర్వహించారు.

పాత ఊరు రోడ్డుకు బ్రిడ్జి నిర్మించాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న



మోకాళ్ల లోతు నీళ్లలో నిరసన తెలుపుతున్న కేవీపీఎస్ నాయకులు

తెలకపల్లి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : మండలం రాంరెడ్డిపల్లిలో పాత ఊరి రోడ్డు సర్వే నెంబరు 137లో 150 ఎకరాల పంట పొలాల రైతుల రాకపోకలకు బ్రిడ్జి నిర్మించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. మండల పరిధిలోని రాంరెడ్డిపల్లిలో ఆదివారం పొలాలకు వెళ్లే దారిని కేవీపీఎస్ ఆధ్వర్యంలో పరిశీలించి నిరసన తెలిపారు. దాచేపల్లి చెరువు బ్యాక్ వాటర్ రావడంతో మనిషి లోతు నీళ్లతో నానుకుంటూ పోవాల్సి వస్తుందని, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చీర్ల కృష్ణయ్య, స్వామి, కొమ్ము పరశురాములు, ఆంజనేయులు, కర్నె మల్లయ్య, ఈశ్వరయ్య, కొమ్ము చంద్రయ్య, కొమ్ము సుక్కయ్య, నిరంజన్ పాల్గొన్నారు.